

# నిజాయితీ చాటుకున్న గుండ్లపల్లి శ్రీహరి

సందేశం టైమ్స్, సూర్యాపేట ప్రతినిధి – సెప్టెంబర్ 28: సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామానికి చెందిన గుండ్లపల్లి శ్రీహరి తన నిజాయితీతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆయన బైక్ పై వెళ్తూ దారి మధ్యలో వివో %ఎ%50 మోడల్ మొబైల్ ఫోన్ (విలువ సుమారు రూ.20,000) దొరకగా, దానిని తన వద్ద ఉంచుకోకుండా గ్రామంలో మైక్ ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం పంచారు. ఈ సమాచారం తెలుసుకున్న అనంతగిరి మండలం మిట్య తండకు చెందిన భూక్య సైదులు % రామచంద్రుకు చెందినదని నిర్ధారించడంతో, ఈ రోజు గ్రామ ప్రజల సమక్షంలో ఆ ఫోన్‌ను ఆయన యజమానికి అప్పగించారు.

ఈ సందర్భంలో గ్రామస్థులు గుండ్లపల్లి శ్రీహరి నిజాయితీని అభినందించారు.

ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వీరబోయిన నాగరాజు, బుర్ర నరేష్, బుర్ర పవన్, బుర్ర సతీష్, చుండూరు మురళి, బుర్ర నాగమల్లి, ఆకారపు నరేందర్, బుర్ర వీరబాబు, మిట్య తండకు చెందిన మున్నా, ఆజి, సోముల తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కొత్త కార్యాలయానికి ఆరంభం





సందేశం టైమ్స్, హైదరాబాద్: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ గారు, ఐసీసీసీ లో ఏర్పాటు చేసిన హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రత్యేక కార్యాలయం ఏర్పాటుతో కౌన్సిల్ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని తెలిపారు. ప్రణాళికలు, సమన్వయం మెరుగ్గా జరిగే అవకాశం కలుగుతుందని, అలాగే నగరవ్యాప్తంగా కౌన్సిల్ అవగాహన, అవుట్‌రిచ్ కార్యక్రమాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. పోలీస్ విభాగం మరియు సమాజం మధ్య సత్సంబంధాలు, భద్రతా చర్యల్లో ప్రజల భాగస్వామ్యం పెరగడంలో ఈ కొత్త కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# పుల్కల్ గ్రామం లో మహంకాళి దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



సందేశం టైమ్స్:పుల్కల్ మండల ప్రతినిధి 28సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా: పుల్కల్ మండల కేంద్రంలోని పుల్కల్ గ్రామం లో ఉదయ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది. నవరాత్రుల్లో దుర్గాదేవిని తొమ్మిది రూపాల్లో పూజిస్తారు, అయితే దుర్గాదేవి మహంకాళి అవతారం నవరాత్రుల్లోని ఏడవ రోజు అయిన కాళరాత్రి రూపంలో దర్శనమిస్తుంది. ఈ కాళరాత్రి అవతారం భక్తులకు భయంకరమైన రూపంతో, దుష్ట శక్తులను నాశనం చేసే శక్తితో కూడుకున్నది. దుర్గాదేవి నవరాత్రుల సమయంలో 'మహంకాళి' అని ఒక ప్రత్యేక అవతారం ఉండదు. బదులుగా, నవరాత్రులలో దుర్గాదేవి తొమ్మిది రూపాలైన నవదుర్గలను ఆరాధిస్తారు, అందులో 'కాళరాత్రి' అమ్మవారు ఏడవ రోజున పూజించబడుతుంది, ఆమెను కొన్నిసార్లు మహంకాళికి సంబంధించిన రూపంగా భావిస్తారు. ఈ నవరాత్రుల్లో అమ్మవారికి నారింజ రంగు దుస్తులను అలంకరించి, కాళరాత్రి దేవిని పూజించి, రాక్షసులను సంహరించిన ఆమె శక్తిని స్మరిస్తారు. ఈ కార్యక్రమం లో ప్రతి రోజు యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిజాంపేట్ మండలంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28సెప్టెంబర్: నిజాంపేట్ మండల్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ గ్రామ గ్రామాల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో జనార్ధన్ ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా, యాదగిరి ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ అనుముల తుకారం మాట్లాడుతూ, "బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి యువత ముందడుగు వేయాలి. ఈ దేశానికి దిశా దశ చూపిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి యువకుడు ముందుకు సాగాలి. ప్రతి ఒక్క యువకులు సోదర భావంతో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి బాటలో నిలవాలి, క్రమశిక్షణతో ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. రమేష్ మైపాల్ సాయిలు రాజు విజయ్ నాగరాజు దుర్గయ్య శ్రీకాంత్ నరేష్ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# టీ వై జె ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఘనంగా జన్మదిన వేడుకలు







సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలో ఏరియా హాస్పిటల్ లో తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ జహీరాబాద్ అధ్యక్షులు చెల్మెడ అనిల్ కుమార్, టీ వై జె ఎఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ నందు టీ వై జె ఎఫ్ వ్యవస్థాపక %డ% రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్రావు తనుగుల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జహీరాబాద్ తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ తనువుల జితేందర్ రావు ఎల్లప్పుడూ మన జర్నలిస్టుల కోసం నిరంతరం పోరాడిన మహానుభావులు. వారి జన్మదిన వేడుకలు కోహిర్ ఏరియా ఆసుపత్రిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ పటేల్ ,టీ వై జె ఎఫ్ ఎఫ్ జహీరాబాద్ ఉపాధ్యక్షులు నాగేష్, టివైజెఎఫ్ ఝరసంఘ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టామ్ టామ్ సాయిలు, గైబ్ అన్న శ్రీనివాస్ నాయకులు, రాజు, శ్రీనివాస్ కృష్ణ రాజేశ్వర్ దుర్గయ్య, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 118వ జయంతి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28సెప్టెంబర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని రానాపూర్ గ్రామంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య రంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. పన్నెండేళ్ళకే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవపోసన పట్టి 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క అని అన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు జలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించుతున్నదని. విద్యను సైతం కాషాయీకరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్యార్థులు అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న డిపో మేనేజర్ మల్లేశం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28సెప్టెంబర్: బతుకమ్మ మరియు దసరా పండుగలను పురస్కరించుకొని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డిపో అభివృద్ధి చెందాలని, ఉద్యోగులందరూ ఆర్థికంగా సుఖంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ రోజు డిపో మేనేజర్ మల్లేశం, మార్కెటింగ్ ఇంచార్జి పాండు, కంట్రోలర్లు రాములు మరియు ఇతర ఉద్యోగులతో కలిసి బోరంచ గ్రామంలోని అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఆయన అమ్మవారిని దర్శించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నారాయణఖేడ్ డిపో మరింత అభివృద్ధి చెందాలని, లాభదాయకంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ చెల్లించార్జ్ పాండు, భోజిరెడ్డి, లోకేష్ రెడ్డి, దీపక్ రెడ్డి, బెల్లాపురం రమేష్, దండు సిద్ధప్ప తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వారు కూడా సమాజం సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.



